నేటి దినపత్రిక
సూర్య

ఆదివారం
7 జనవరి
2024
పేజీలు 8

పల్నాడు జిల్లా

## నర్సరావుపేట ఎంపీ సీటుపై సందిగ్ధంలో

# అధినేత జగన్..!!





- లావును గుంటూరు వెళ్ళమన్న అధిష్టానం
- నో చెప్పిన ఎంపి కృష్ణదేవరాయలు
- అసెంబ్లీ కి సైతం విముఖత చూపిన లావు
- సిఎంవో నుంచి 'మోదుగుల'కు పిలుపు
- ఎంపి సీటు బీసీలకు ఇవ్వాలని నిర్ణయం
- రంగంలోకి బీసీ యువనేత నాగార్జున యాదవ్
- 'లావు' సీటు విషయంలో అధిష్టానంపై పల్నాడు ఆగ్రహం

నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

వైనాట్ 175 అంటూ ఎన్నికల రణక్షేత్రంలోకి దూకుతోన్న వైసిపి అధిష్టాణం అభ్యర్థులు ఎంపిక విషయంలో చేపడుతోన్న వ్యూహాత్మక చర్యలతో సిటింగ్ ఎమ్మెల్యేలలను భయ కంపితులను చేస్తోంది.తాడేపల్లి సిఎంవో కార్యాలయం నుంచి ఫోన్ వచ్చిందంటే ఎమ్మెల్యేల గుండె గుబేలు మంటోంది. ఈనేపథ్యంలో అభ్యర్థులు ఎంపిక విషయంలో అధినేత జగన్మోహనరెడ్డి చేపడుతోన్న చర్యలు కొందరిలో మోదాన్ని కలిగిస్తే మరి కొందరిలో ఖేదాన్ని కలిగిస్తున్నాయి.ఐ ప్యాక్ తోపాటు మరో ఐదు సర్వేలను ప్రామాణికంగా పెట్టుకుని అభ్యర్థులను ఎంపిక చేయడం,సిటింగ్ లను మార్చడం లాంటి చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే కొందరు ఎంపిలను రథీ చేసిన వైసిపి అధిష్టానం కొన్న ఎంపి సీట్లపై సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పల్నాడు జిల్లాకు సంబంధించిన నర్సరావుపేట పార్లమెంట్ నియోజవర్గంపై ముఖ్యమంత్రి ఫోకస్ పెట్టినట్లు సమాచారం అందుతోంది. ఈనేపథ్యంలో శుక్రవారం పల్నాడు ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రితో బేటి అయిన ఎంపి లావును కృష్ణా నీవు గుంటూరు పార్లమెంట్‌కు పోటీ చేయాలని, అక్కడ నీవు విజయం సాధిస్తావని ముఖ్యంత్రి చెప్పినట్లు తెలిసింది. నాకు నర్సరావుపేట అయితేనే బాగుంటుందని నేను అక్కడి నుంచే పోటీ చేస్తానని కృష్ణదేవరాయలు ముఖ్యమంత్రికి చెప్పినట్లు తెలుస్తోంది.లేదు నీవు గుంటూరుకు వెళ్ళాల్సిందేనంటూ సిఎం స్పష్టం చేసి వెళ్ళిపోయినట్లు తెలుస్తోంది. దీంతో వెనుదిరిగిన కృష్ణదేవరాయలు సందిగ్ధంలో పడినట్లు తెలుస్తోంది.అయితే అసెంబ్లీకి వెళతారా అన్న ప్రశ్నకు నేను అసెంబ్లీకి వెళ్ళే ఆలోచన లేదని నేను ఎంపిగానే పోటీ చేస్తానని కృష్ణదేవరాయలు మీడియా అడిగిన ప్రశ్నలకు బదు లిచ్చారు. ఇదిలావుండగా, కృష్ణదేవరాలును నర్సరావుపేట నుంచి మారుస్తున్నట్లు వస్తున్న ప్రచారంతో పల్నాడు ప్రజల్లో ఆగ్రహం మిగతా 3వ పేజీలో

## విద్యార్థులు సృజనాత్మకత

# శక్తి పెంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ శివ శంకర్

**నరసరావుపేట మేజర్ న్యూస్**

విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవాలనే తపన తో పాటు లక్ష్య సాధనకు నిరంతర తృష్ణ, కృషి కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. శనివారం స్థానిక నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్ హాలులో విద్యా శాఖ ఆధ్వర్యంలో పరీక్షలలో ప్రతిభ కనబరిచిన 9 మరియు 10 వ తరగతి విద్యార్థిని , విధ్యార్థులతో దే విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ విధ్యార్థుల నుండి వారి వారి అబిప్రాయలపై సేకరించిన పత్రాలపై స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే యూనియన్ పబ్లిక్ సర్వేసేస్ పై అవగాహన కల్పించారు. తానూ ఐ.ఎ. యస్ కావడానికి అప్పటి మిగతా 3వ పేజీలో









# వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి

- రాష్ట్రంలో నూతనంగా 12 కార్యాలయాలు ప్రారంభం
- నరసరావుపేటలో నూతన భవన శంకుస్థాపన
- భూమి పూజ చేసిన మంత్రి రజిని

**నరసరావుపేట మేజర్ న్యూస్**

వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజల ఆరోగ్య రక్షణకి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని అన్నారు. శనివారం నరసరావుపేటలో పల్నాడు జిల్లా ఔషధ తనిఖీ అధికారి కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి రజిని భూమి పూజ చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్, నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డ్రగ్స్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ లు ఉన్నారు. మంత్రి రజిని మాట్లాడుతూ కొత్తగా పల్నడు జిల్లా ఏర్పాటు అయిన తర్వాత గవర్నమెంట్ డిపార్ట్మెంట్ సంబంధించి మొట్టమొదటి గవర్నమెంట్ ఆఫీస్ బిల్డింగ్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం అని తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య విషయంలో కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని అందులో భాగంగా డ్రాగ్ ఇన్‌స్పెక్టర్ ఆఫీస్‌కి కూడా బిల్డింగ్ మిగతా 3వ పేజీలో

## "సేవారత్న" పురస్కారం అందుకోనున్న "దివ్వెల"

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



సత్తెనపల్లి పట్టణానికి చెందిన భరతమాత అన్నప్రసాద వితరణ పథకం రూపశిల్పి, సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు సేవా రత్న పురస్కారానికి ఎంపికయ్యారు. నరసరావుపేట లోని వాసవి సేవా సమితి సిల్వర్ జూబ్లీ మహోత్సవాల సందర్భంగా కమిటీ సభ్యులు వివిధ విభాగాల్లో విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి, ఈ సేవా రత్న పురస్కారంకు ఎంపిక చేశారు. ఆదివారం నరసరావుపేట పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు కమిటీ వారు నిర్వహించే కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేయడం జరుగుతుందని కమిటీ చైర్మన్ యిమ్మిడిశెట్టి గోవర్ధనరరావు తెలియజేశారు. సుదీర్ఘ కాలంగా దాతల సహకారంతో భరతమాత అన్నప్రసాద వితరణ పథకం ద్వారా సత్తెనపల్లి పట్టణంలోని అనేకమంది నిరుపేదలకు బోజన ప్యాకెట్లను దివ్య శ్రీనివాసరావు ద్వారా పంపిణీ చేయటం చూసి ఎంపిక చేసినట్లు చైర్మన్ తెలిపారు. ఈ సేవా సమితి సంస్థ ను చీతిరాల గురుపెద్దన్న స్థాపించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఉల్లం శేషగిరిరావు, పూజల వెంకట కోటయ్య, అనుమోలు జయరాం, బి.ఎల్ .చిన్నయ్య, బత్తుల ఆదినారాయణ, బొక్కా సంగీతరావు, చలువాది చిన సత్యనారయణ, చవల బాలకోటయ్య, బత్తిన శ్రీనివాస బాబు, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవతి సుబ్బారావు, పెరుమాళ్ళ లక్ష్మీ శివన్నారయణ, కొత్తూరి విశ్వేశ్వరరావు, మద్ది వెంకటేశ్వరరావు, వెలుగూరి శరత్ బాబు, జమిలి రాధ కృష్ణమూర్తి, చిలకల శ్రీనివాసరావు, కాపుగంటి రత్తయ్య, పోతుగంటి రామ కోటేశ్వరరావు, నరసింహారావు, జవ్వాజి రామమోహనరావులు, శ్రీనివాసరావును అభినందించిన వారిలో ఉన్నారు.

## జర్నలిస్ట్ కేకే మూర్తి భౌతిక కాయానికి నివాళులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

అకాల మరణం చెందిన సత్తెనపల్లి సీనియర్ జర్నలిస్టు కోట కృష్ణమూర్తి(67) భౌతిక కాయానికి బంధుమిత్రుల అశ్రునైనాల మధ్య శనివారం అంత్యక్రియలు జరిగాయి. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేత పక్కాల సూరి బాబు, సిపిఎం నేత గద్దె చలమయ్య, సిపిఐ నేతనరిశేవేణుగోపాల్, ఎఐటి యుసినేత కంబాల శ్రీనివాస్, జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు, ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, మారూరి పుల్లారెడ్డి, ఐజెయు మాజీ సభ్యులు, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, మారూరి లింగారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు నందా సాంబశివరావు, జింకా రామారావు, న్యాయవాదులు ఇ.ఎల్లారెడ్డి, బగ్గి నరసింహారావు, సిపిఐ నేత తోట.రామతిరుపతిరావుతదితరులు మూర్తి భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ... దాదాపు నాలుగు దశబ్దాల పాటు జర్నలిస్టుగా సత్తెనపల్లి అభివృద్ధికి తనవంతు కృషి చేశారని నేటితరం జర్నలిస్టులకు ఆదర్శప్రాయుడంటూ ప్రస్తుతించారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని పీవీ బొర్రా

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



భారత మాజీ ప్రధాన మంత్రి పీ.వీ నరసింహరావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని,పీవీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జనసేన పార్టీ సత్తెనపల్లి నియో జకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు. అనంతరం పీవీ విగ్రహ కమిటీ సభ్యులు బొర్రాను దుశ్శలువా,పూలమాలలతో బొర్రాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా అప్పారావు మాట్లాడుతూ.. మన తెలుగు జాతికి చెందిన పీవీ నరసింహారావు భారతదేశ ప్రధానమంత్రిగా ఉండడం మనందరికీ ఎంతో గర్వకా రణం అన్నారు. పీవీ నరసింహారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు.రాజకీయంగా రాష్ట్రస్థాయి నుండి దేశ స్థాయికి అంచెలంచెలుగా ఎదిగి తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి మన పీవీ నరసింహారావు అన్నారు. దేశ రాజకీయాల్లో పీ.వీ నరసింహారావు చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, మండల పార్టీ అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వ రావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ నెంబర్ కేశవ, చిలకా పూర్ణ, ఘట్టు శ్రీదేవి ,ముప్పాళ్ళ మండల జనసేన నాయకుడు తిలక్ పాల్గొన్నారు.

# పదవులు బడుగు జీవులకు...పెత్తనం రెడ్లకు

సత్తెనపల్లిప్రతినిధి, మేజర్‌న్యూస్




" పదవులు బడుగు జీవులకు... పెత్త నం మాత్రం రెడ్డి వర్గీయులకు" ఇది జగన్ ప్రభుత్వం నైజం అని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు ధ్వజమెత్తారు. శనివారం "కన్నా" క్యాంపు కార్యాలయంలో జరి గిన విలేకరుల సమావేశంలో వారు జగన్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు. నాడు అన్న ఎన్టీఆర్... నేడు చంద్రబాబు నాయుడు బీసీల లో రాజకీయ చైతన్యం తీసుకు వచ్చా రని చెప్పారు. దాదాపు 11 వేలకు పైగా పదవులు బీసీలు కట్టబెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం దేనిని గుర్తు చేశారు. ఇదే జగన్ ప్రభుత్వం బీసీల ను కక్ష కట్టి వారిపై దాడులు చేయించడమే కాకుండా... అన్ని విధాల వా రిని ఇబ్బందులకు గురిచేసి ఒదని దు య్యబట్టారు. బీసీలకు పదవులు ఇచ్చినట్లు ఇచ్చి పెత్తనం మాత్రం రెడ్డి వర్గీయులకు ఇచ్చార న్నారు. ఈ ప్రభుత్వం బీసీలను అణగదొక్కే ప్ర యత్నం చేసిందే తప్ప, వారి అభి వృద్ధికి ఏమాత్రం దోహదపడలే దని ఆరోపించారు. ఈ ఐదేళ్ల పరి పాల నా కాలంలో అత్యంత అవినీ తిపరు డు, విధ్వంస కారుడుగా జగన్ ముద్ర వేసుకున్నారే తప్ప ఏ వర్గానికి మేలు చేయలేకపోయారన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. పంచాయ తీరాజ్ వ్యవస్థను, నిరుద్యోగ యువతను నిర్వీర్యం చేసి, మహిళలను, అనేక వర్గాల వారిని ఈ జగన్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించడమే కాకుం డా వారిపై భౌతిక దాడులు జరిపించి పాలన కొనసాగించారని ఆరోపించా రు. టిడిపి హయాంలో ఉన్న 2000 పింఛన్ ను, నేడు 3000 కు పెంచు తున్నట్లు జగన్ గొప్పలు చెప్పుకో వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన జగన్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ప్రజలు సాగనంపనున్నారని వారు జో ష్యం చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధులు పూజలు చిన్న వెంకట కోటయ్య, ఆళ్ళ సాంబ య్య, కంబాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతి నిధి వక్కంటి అజయ్ కుమార్, దివ్వెల శ్రీనివాసరా వు పాల్గొన్నారు.

# "ఎస్మా"కి భయపడేదిలేదు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన, చట్టబద్ధమైన డిమాం డ్లను పరిష్కరించాల్సింది పోయి. పోరాడుతున్న అంగన్వాడీ లపై జీవో నెంబర్ 2 ఎస్మా ప్రయోగించిన తీరు చూస్తుంటే ఉద్యమానికి ప్రభు త్వం ఎంతగా భయపడుతుందో అర్థమవు తుందని పెండ్యాల మహేష్ అన్నారు. గతంలో ఉద్యోగుల, కార్మికుల పోరా టాలపై ఎస్మాను ప్రయోగించిన ముఖ్యమంత్రు లందరూ అధికారాన్ని కోల్పోయారని, జగన్ కూడా ఆ జాబి తాలో చేరేం దుకు సిద్ధపడాలని హెచ్చరించారు. ఏ ఒక్క అంగన్వాడీ కూడా ప్రభుత్వ బెదిరింపులకు భయ పడాల్సిన అవసరం లేదని, జగన్ ప్రభుత్వానికి అధికారం రెండునెలలే ఉండగా 6 నెలల ఆదేశాలను ఎలా ఇచ్చారని ఎద్దేవాచేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీ డిమాండ్లు పరిష్కరిం చడం మినహా మరొక మార్గం లేదని స్పష్టం చేశారు. అంగన్వాడీలకు నిత్యావసర ధరలు కనుగుణంగా కనీస వేతనం 26వేలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు గ్రాడ్యుటి అంగన్వాడీలకు అమలు చేయాలని, లబ్ధిదారులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ లుగా మారుస్తూ తక్షణం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జీవో ప్రతులను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు సుజాత, అహల్య, సెక్టార్ లీడర్స్ ధనలక్ష్మి, చాముండేశ్వరి, దుర్గాభ వాని, అంజలి, జ్యోతి, పద్మ తది తరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి ఆర్థిక సాయం



పెదకూరపాడు, మేజర్ న్యూస్

తెలుగుదేశం పార్టీ జండా మోస్తున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ అన్నారు.పెద్దకూరపాడు sc కాలనీలో అకాల మృత్యువాత పడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొర్రపాటి చలపతి (42) మృతదేహాన్ని శనివారం దర్శించి నివాళులర్పించారు. మృతికి కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ సమకూర్చిన రూ 5వేల నగదు సాయాన్ని మృతుడి కుటుంబానికి అందించారు. వారివెంట జిల్లా మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీ గల్ల బాబురావు, పెదకూరపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు వెల్లలచెరువు సురేష్, నాయుడు శ్రీను, అంకమ్మ గారి శ్రీను, గోగులపాటి కామేశ్వరరావు ఉన్నారు.

## 12వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తనపల్లి మున్సిపాలిటీ పరిధిలోసమాన పనికి సమాన వేతనం, ఉద్యోగుల పర్మినెంట్ కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగస్తులను లోపలికి వెళ్లకుండా ఔట్- సోర్సింగ్ కార్మికులు ముట్టడించారు. వీరికి మద్దతుగా జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, 7వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాదెం డ్లనాగేశ్వరావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బత్తుల కేశవ, నాయకులు చిలకా పూర్ణ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ అసమర్ధ పాలనకు పరాకాష్ట: గంగినేని లీలావతి

పెదకూరపాడు,మేజర్‌న్యూస్



అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడం చేతకాక ఎస్మా చట్టాన్ని ప్రయోగించటం జగన్ అసమర్థ పాలనకు పరాకాష్ట అని రాష్ట్ర తెలుగు నాడు అంగన్వాడీ మరియు డ్వాక్రా విభాగ ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లీలావతి మాట్లాడుతూ న్యాయ బద్ధంగా తమ హక్కుల కోసం26 రోజులు గా పోరాడుతున్న అంగన్ వాడీ ల సమస్యలను పరిష్కరించడం చేతకాక ఈరోజు రాజ్యాంగ విరుద్ధంగా వారిపై ఎస్మా ప్రయోగించడం దారుణం అని ప్రభుత్వ వైఖరి పై మండిపడ్డారు. సమ్మెను నిషేధిస్తూ అంగన్ వాడీలను అత్యవసర సేవలకిందకి తీసుకు వస్తూ జీవో నెంబర్ 2 ను జారీచేయడం సమ్మెకాలం లో వేతనం లో కోత విధించడం ఈ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. వైకాపా ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## బాబు సూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం



కారంపూడి మేజర్ న్యూస్

మాచర్ల నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి గారి ఆదేశాల ప్రకారం పంగులూరు అంజయ్య, పంగులూరు పుల్లయ్య,,గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము,కటికళ బాలకృష్ణ,తండా మస్తాన్ జాని ఆధ్వర్యంలో జరిగిన బాబు సూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నేతలు

# వైద్యరంగంపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

నిమిత్తం ప్రభుత్వపరంగా 69 లక్షల రూపాయలు కూయించారని అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తుగా అన్ని జిల్లాలలో ఔషధ నియంత్రణ పరిపాలన వారికి సంబంధించిన కార్యాలయాల భవనాలు సమిత్తము నిధులు మంజూరు చేశారని అందులో భాగంగా గత సంవత్సరం “12” భవనాలు ప్రారంబోత్సవం చేశారని అన్నారు. ప్రస్తుతం రెండు రీజనల్ లేబరేటరీస్ (కర్నూలు - విశాఖపట్నం) కూడా నిర్మాణంలో ఉన్నాయని అన్నారు . శనివారం నెల్లూరు జిల్లా కావలిలో కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆఫీస్ కార్యాలయాని భూమి పూజ చేశారని అన్నారు. ప్రజలకు నాణ్యమైన మందులను అందుబాటులో ఉంపదులోనూ మరియు నటి మందులను అంకట్టడులో డ్రగ్ కంట్రోల్ డిపార్ట్మెంట్ వారు విశేషమైన కృషి చేస్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్, డ్రగ్స్ కంట్రోల్ కంట్రోల్ ఆడ్మినిస్ట్రేషన్, డాక్టర్, కొల్లి రఘురామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెమిస్టు, అధికారులు, ప్రజాప్రతినిధులు వారందరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంఎస్ ఐ.డి. కన్‌స్ట్రక్షన్ ఎస్సి, డిఈ, ఈఈ, ఏడి మరియు ఉమ్మడి గుంటూరు/పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వేల్పుల విజయ శేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ దోనపల్లి లక్ష్మణ్ మరియు డిస్ట్రిక్ డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్ శ్రీమతి దత్తి సునీత, ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు పలువురు వైద్య అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు గుంటూరు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.రంగారావు మరియు అసోసియేషన్ సభ్యులు, పల్నాడు జిల్లా హోల్‌సేల్ అండ్ రిటైల్ మెడికల్ షాప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సృజనాత్మకత శక్తిని పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ నాగి రెడ్డి, మరియు సూత్రా దారులు సినిమా ప్రభావం ఉందన్నారు. స్కూలులో నిర్వహించిన సమాజంపై సినిమా ప్రభావం వ్యాస రచనలో ద్వితీయ స్థానం లో బహుమతిని అప్పటి కలెక్టర్ నాగిరెడ్డి చేతులమీదుగా తీసుకోవడం జరిగిందన్నారు. చిన్నప్పటి నుండి మైతాలజి అంటే ఇష్టమని, ఐ.ఎ. యస్ పరీక్షలలో జాగ్రఫీ, తెలుగు లిటరేచర్ తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు రెండు అలవాట్లు అలవరచుకోవాలని అందులో ఒకటి శారీరక శ్రమ మోర్కోటి మెదడుకు పదును పెట్టేవి ( చెస్, సుడోకు, వంటివి) గా ఉండాలన్నారు. ముఖా ముఖిగా మీలో ఉన్న సందేహాలను, వ్యక్తిగతము అయినా, ఉన్నత చదువులపై అయినా తెలుసుకొని సందేహాలను నివృతి చేసుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థిని, విధ్యార్థులతో మమేకమై వారి మధ్యలో నే ఉండి పలు ప్రశ్నలకు సమాదానాలు రాబట్టారు. తానూ మైతాలజి చదువుతూ నేటి పరిస్థితులతో బెరీజు వేసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు పరిస్థుతలను అవగాహన చేసుకొని తదనుగుణంగా మైండ్ సెట్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులలో ప్రేరేణ కలిగేలా 10 వ తరగతి తదుపరి చదువ వలసినన ఉన్నత చదువులపై అవగాహన కల్పించారు. ఏ ఏ కోర్సులకు ఎలా ముందుకు వెళ్ళాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విపులంగా వివరించారు. అంతే కాకుండా మ్యాథ్స్, సైన్స్ వంటి సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రతి ఒక్కరిలో బలమైన సంకల్పం ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఐ.ఎ.యస్ పరీక్ష ఎలా సన్నద్ధం అయినది వివరించారు. విద్యార్థుల అభిప్రాయాలను, లక్ష్యాలను లిఖిత పూర్వకంగా తీసుకొన్నారు. ఈ సందర్భంగా ట్రిని కలెక్టర్ కల్పశ్రీ, గురుజాల రెవిన్యూ డివిజినల్ అధికారి రమణ కాంత్ ఉన్నత ఉద్యోగ సాధనలో వారి స్వీయ అనుభాలను విధ్యార్థులకు ఆర్థమయ్యాలా వివరించారు. యన్.ఈ. సి. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షలకు విద్యార్దులు ఎలా సన్నద్ధం కావాలో అనే అంశం పై అవగాన కల్పించారు. తొలుత ఎ.పి.ట్రైబల్ స్కూల్ విద్యార్థిని జ్ఞాన దేప్తి వేదిక్ మ్యాత్స్ పై కలెక్టర్ మరియు పలువురు విద్యార్థులు సందించిన సమస్యలను సమాధానం తెలిపి ఆహుతలను అలరించారు. అదే విదముగా శంకర భారతి పురం విద్యార్థినుల పల్నాడు జిల్లా పటత నృత్య ప్రదర్శన ఆహుతులను ఆలరించింది. ఈ కార్యక్రములో జిల్లా విద్యా శాకాదికారి శ్యామ్యూల్, ఉప విద్యా శాకాదికారి వేణుగోపాల్, తదితరులు పాల్గొనారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన పారిశుద్ధ్య కార్మికులు

**పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 12వ రోజు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు గత 12 రోజులుగా ని నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని,సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముందుకు రావడం లేదని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కనీసం వేతనం రూ.26,000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు ఇవ్వాలని, ఇంజనీరింగ్, ఎమ్మార్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ వర్తింపజేయాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 8వ తేదీ సోమవారం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు



**వినుకొండ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులను నోటికి వచ్చినట్లుగా దుర్భాషలాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నియోజకవర్గ అఖిలపక్ష రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల సమావేశం తీవ్రంగా ఖండించింది. శనివారం నాడు శివయ్య భవన్లో ఏర్పాటుచేసిన అఖిలపక్ష ప్రజాసంఘాల సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, జనసేన జిల్లా నాయకులు నిశ్శంకర శ్రీనివాసరావు, టిడిపి జిల్లా నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, పల్లె మీసాల దాసయ్య, పటాన్ అయూబ్ ఖాన్, పీవీ సురేష్, సిపిఐ రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కె నాయుడు, సిపిఎం నాయకులు అంగలకుదురు ఆంజనేయులు, సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ జి. ఫిరోజ్, ఎంఐఎం నాయకులు షేక్ బాజీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్న, మాల మహానాడు దుగ్గెపోగు విజయ్ తదితర నేతలు పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకీ స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రతిపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకులపై నోరు పారేసుకుంటూ దుర్భాషలాడుతున్నాడని శాసన సభ్యుడిగా ఆయన మాట్లాడవలసిన తీరు అది కాదని నియోజకవర్గంలో ఆయన అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయని అనటం సిగ్గుచేటయిన విషయమని అధికారం పోలీసులు అధికారులు ఇంతమందిని చేతిలో పెట్టుకొని ప్రతిపక్షాలపై నోరు చేసుకొని మాట్లాడటం నీతి మాలిన చర్య అన్నారు. ఆయన చేసే అభివృద్ధి పనుల్లో ఎవరు అడ్డం వచ్చారో ఏ భవనాలు, కట్టడాలకి అడ్డుపడ్డారో చెప్పాలన్నారు. అభ్యంతరాలు ఉన్న రజకులు కోర్టుకు వెళ్లారని ఇంకా అభ్యంతరాలు ఉన్న అనేకమందికి చట్టప్రకారం కోర్టుకు వెళ్లే హక్కు ఉన్నదని దానికి ప్రతిపక్షాలను దూషించడం సరికాదని వారన్నారు. తమరు అధికారంలోకి వచ్చి ఎన్ఎస్పి కాలనీ నివాసుల ఇళ్లను కూలగొట్టి అక్కడ ఇంతవరకు ఎటువంటి కట్టడాలు నిర్మించలేదని, సురేష్ మహల్ రోడ్డులో నివసిస్తున్న పేదల ఇళ్ళు కూలగొట్టి అక్కడ ఎలాంటి అభివృద్ధి చేయలేదని నిరుపేదలైన నివాసగృహాల వారు కోర్టుకు వెళితే దానికి ప్రతిపక్షాలది బాధ్యతా మీరు మాట్లాడే దానికి అర్థం లేదని పైగా పెన్షన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ప్రతిపక్షాలను దూషిస్తూ మాట్లాడన్ని తీవ్రంగా తప్పుపట్టారు. అదే భాష ప్రతిపక్షాలు మాట్లాడితే గగ్గోలు పెడతావు అడుసు తొక్క నేల కాలు కడుగనేలా పెద్దల సామెత ప్రకారం తిట్టడం తిట్టించుకోవడం నీకు పరిపాటిగా మారిపోయిందని వారన్నారు. వినుకొండకు శాసనసభ్యునిగా నేను మాట్లాడేది వేదం నేను మాట్లాడేది సత్యం మరెవరూ మాట్లాడకూడదు ప్రతిపక్షాలు మాట్లాడితే తప్పుడు మాటలతో దూషించడం ఇది ఎంతవరకు సబబు ఏమిటి ఈయన నోటి దురుసుతనం అని ప్రజలు కూడా ప్రతిరోజు చర్చించుకుంటున్నారని వారు అన్నారు. గుండ్లకమ్మ నదిపై మీరు కడతామని చెప్పిన చెక్ డాములు ఎటు కొట్టుకుపోయాయని వారు ప్రశ్నించారు, మీరు కట్టిస్తానన్న వెటర్నరీ కాలేజీలు అగ్రికల్చరల్ కాలేజీలు ఎన్ని కట్టించారురో చెప్పాలన్నారు. కులాల వారీగా మీరు పంపిణీ చేస్తాం అన్న అనేక ఇళ్ల స్థలాలు ఏమైపోయాయి అన్నారు, మీరు కొన్న భూములకు పక్కగా సిమెంట్ రోడ్లు తారు రోడ్లు, రింగ్ రోడ్లు బైపాస్ రోడ్లు వేయించుకొని రేట్లు పెంచు పెంచుకున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వ భూములను కలుపుకున్న ఒక శాసనసభ్యుడుగా ఆరోపణలు ఎదుర్కొన్న మీ పేరు నిలిచిపోతుందని వారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని మట్టి మాఫియా ఇసుక మాఫియా మద్యం మాఫియా పనులు చేస్తున్న ఎమ్మెల్యేగా తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి ప్రజలకు తెలుసని కావున మీరు చేస్తాను అని చెప్పే అభివృద్ధి చివరి మూడు నెలల్లో ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరని మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలప్పుడు మాట్లాడుతూ చివరి ఆరు మాసాల్లో శంకుస్థాపనలు, శిలాఫలకాలు వేసి ప్రజలను మభ్యపెట్టడం కాదు నిజమైన ప్రజా సేవ చేసేవారు అధికారంలోకి రాగానే మొదలు పెట్టాలి అని ఆనాడు అధికార పక్షాన్ని ప్రశ్నించిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఈ రోజున మీరు కూడా అదే పని చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని మీలాగా మేము కూడా ఎక్కువ భాషను వినియోగించి మాట్లాడితే మమ్మల్ని ప్రజలు ప్రశ్నిస్తారని వారు హితవు పలికారు. తరువాతి సమావేశంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, దీనిపై జరిగిన అవినీతి పై చర్చించాలని నిర్ణయించారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు ఐక్యంగా ఉండాలి

**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణం లోని సురేష్ మహాల్ రోడ్ అంగన్వాడి సమ్మె నిరాహార దీక్షలు చేశారు .26వ రోజుకు చేరింది . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెలిపారు ఆయన మాట్లాడుతూ అంగనవాడి కార్యకర్తలు ఎవరు భయపడవలసిన అవసరం లేదని ఇలాంటి వాటికి అంగన్వాడీ కార్యకర్తలు చాలా ఐక్యంగా తిప్పి కొట్టగలరని ఆయన అన్నారు లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ఇలాంటి వాటికి ఎవరు భయపడవద్దని మన వెనక యూనియన్లు అండదండలుగా ఉంటాయని ఉద్యోగాలకు వచ్చిన ఇబ్బంది ఏమి ఉండదని అన్నారు కార్యకర్తలు అందరూ ముక్తకంఠంతో అందరూ యూనియన్ ఏమి చెప్తే అదే చేస్తాం ఏమి భయం లేదని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలపై యస్మా ప్రయోగించడం దుర్మార్గం అన్నారు. తర్వాత అంగనవాడి కార్యకర్తలు అందరూ ప్రభుత్వ జీవో పేపర్స్ తగల బెట్టి నిరసన తెలిపారు.

# నర్సరావుపేట ఎంపీ సీటుపై సందిగ్ధంలో అధినేత జగన్..!!

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తమవుతోంది. క్లీన్ ఇమేజ్ ఉండటమేకాకుండా పల్నాడు ప్రాంత అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన లావు కృష్ణదేవరాయలుకు నర్సరావుపేట సీటు ఇవ్వక పోవడంపై కూడా పల్నాడు ప్రజలు అధిష్టానం దగ్గరకు వెళ్ళి చెప్పాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం అందుతోంది. ఏడు నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున తరలి వెళ్ళి మాకు ఎంపిగా కృష్ణదేవరాయలు కావాలని ముఖ్యమంత్రికి చెప్పాలని నిర్ణయించుకున్నారు.

**సిఎంవో నుంచి మోదుగులకు పిలుపు..?**

ఒక వైపు కృష్ణదేవరాయాలు ఎపిసోడ్ నడుస్తోన్న నేపథ్యంలో మాజీ ఎంపి మోదుగల వేణుగోపాలరెడ్డికి సిఎంవో నుంచి పిలుపు వచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది.అయితే ఆయనను ఎందుకు పిలిచారో నన్న సస్పెన్స్ కొనసాగింది. ఒక దశలో నర్సరావుపేట పార్లమెంట్ సీటుకు బీసీ సామాజిక వర్గానికి ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం అందుతోంది. ఈ నేపథ్యంలో పలువురి పేరు పరిశీలనలోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా బిసీలకు ఎంపి సీటు కేటాయించే పక్షంలో అనేక సామాజిక వర్గఆలను పరిగణలోకి తీసుకున్నఆరు. ఇందులో వడ్డెర, యాదవ, రజక సామాజిక వర్గంకు చెందిన నేతలను పరిశీలనలోకి తీసుకున్నారు. కాగా, నర్సరావుపేట పార్లమెంట్ స్థానంలో అధికంగా ఉన్న కమ్మ, బీసి వర్గాలకు చెందిన ఓటర్లు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపిలు రెండు కూడా కమ్మ, లేదా బీసీ సామాజిక వర్గంకు చెందిన వారికే సీటు ఇవ్వాలన్న ఆలోచనలో ఉన్నారు.ఈ నేపథ్యంలో బీసీ సామాజిక వర్గంకు చెందిన మాజీ టిటిడి ఛైర్మన్ పుట్టా సుధారకరయాదవ్ లేదా అతని తనయుడు పుట్టా మహేష్ యాదవ్‌ను ఎంపి బరిలో నిలపాలని టిడిపి భావిస్తుంది. గత కొన్ని నెలలుగా ఈ పేర్లు ప్రచారంలో ఉన్న క్రమంలో వైసిపి కూడా అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది.

**జంగా లేదా నాగార్జున యాదవ్ పేర్లు పరిశీలన:**

నర్సరావుపేట పార్లమెంట్‌కు బీసీ సామాజిక వర్గంకు ఇవ్వాలని భావిస్తున్న వైసిపి అధిష్టానం కొన్నఇ పేర్లను పరిశీలనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. బీసి సామాజిక వర్గంలో యాదవ కమ్యూనిటి ఆర్థిక అంగ బలం ఎక్కువగా ఉండటంతో యాదవ సామాజిక వర్గంకే ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భగాంగా యాదవ సామాజిక వర్గంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి లేదా సత్తెనపల్లి నయోజకవర్గం ముప్పాలళ్ళకు చెందిన యనమల నాగార్జున యాదవ్ పేర్లు పరిశీలనకు వచ్చినట్లు తెలుస్తోంది.అయితే జంగా కృష్ణమూర్తి గురజాల ఎమ్మెల్యే సీటును ఆశిస్తున్న నేపథ్యంలో నాగార్జున యాదవ్ పేరును ముఖ్యంగా పరిశీలనకు వచ్చినట్లు సమాచారం అందుతోంది. ఈక్రమంలో కొందరు ఎమ్మెల్యేలకు నాగార్జున యాదవ్ విషయంపై చర్చినట్లుగా తెలుస్తోంది. నాగార్జునయాదవ్‌కు సంబంధించిన ఆర్థిక విషయాలను ఎమ్మెల్యేలే చూసుకోవాలని అధిష్టానం సూచించినట్లుగా కూడా సమాచారం అందులోంది. అయితే అందులో కొందరు ఎమ్మెల్యేలు బహిరంగంగా చెప్పకపోయిన విముఖత చూపినట్లు తెలుస్తోంది.

**ఎంపి లావు రూటు ఎటూ..?!**

వైసిపి అధిష్టానం నర్సరావుపేట ఎంపి టిక్కెట్ నిరాకరించిన నేపథ్యంలో ఎంపి లావు కృష్ణదేవరాయలు రూటుఎటు వెళ్ళనుందోనన్న ఉత్కంఠ పల్నాడు ప్రజలలో వ్యక్తమవుతోంది. కమ్మ సామాజిక వర్గంకు చెందిన కృష్ణదేవరాయలు గతంలో ఎన్నడూ ఏ ఎంపి చేయని అభివృద్ధి పనులు చేసి పల్నాడు ప్రజల గుండెల్లో నిలిచి పోయారు. అలాంటి ఎంపికి సీటు ఇవ్వకపోవడంపై వైసిపి నేతలు, కార్యకర్తలలో అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఒక వేళ ముఖ్యమంత్రికి చెప్పినా వినకపోతే ఆయన ఏ పార్టీలో ఉన్నఆ ఓటు వేస్తామని స్పష్టం చేస్తున్నారు.దీంతో కృష్ణదేవరాయలు నిర్ణయం కోసం ఇక్కడి నేతలు ఎదురు చూస్తున్నారు. 7 అసెంబ&ఈల నియోజకవర్గాలలో అనేక మంది నేతలు, కార్యకర్తల అభిమానం చూరగొన్న ఎంపి కృఋష్ణదేవరాయలు వెంట నడిచేందుకు నాయకులు, కార్కర్తలు సిద్దమవుతున్నారు. ఈనేపథ్యంలో కృష్ణదేవరాయలు ను తెలుగుదేశంలోకి ఆహ్వానించాలని ఆ పార్టీ భావిస్తున్నట్లుగా సమాచారం అందులోంది. ఇందులో భాగంగా నర్సరావుపేట పరిధిలో ఉన్న అనేకమంది సీనియర్ నేతలు ఆయన బాట పట్టనున్నట్లుగా తెలుస్తోంది. ఈ రెండు రోజులు పరిశీలన చేసి తర్వాత నిర్ణయం తీసుకోవాలని ఎంపి కృష్ణదేవరాయలు యోచిస్తున్నట్లు సమాచారం అందుతోంది.

## వైఎస్ఆర్ పెన్షన్ కానుక



మాచవరం, మేజర్‌న్యూస్

ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రోగ్రామ్ లివైఎస్ఆర్ పెన్షన్ కానుక అవ్వ, తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 3000లి వేలకు పెంచుకుంటూ పోతామని చెప్పిన మాట ప్రకారం నెరవేర్చటం జరిగింది వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలలి మేరకు అదేవిధంగా మన గురజాల శాసనసభ్యులు శ్రీ కాసు మహేష్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈరోజు వైఎస్ఆర్ పెన్షన్ కానుక అనే ప్రోగ్రాములు నిర్వహించడం జరిగింది. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలం, చెన్నయపాలెం గ్రామంలో ఈరోజు వైయస్సార్ పెన్షన్ కానుక అనే ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది ఈరోజు నుంచి పెన్షన్ 3000 ఇవ్వటం జరుగుతుంది. నాయకులు మాట్లాడుతూ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం సర్పంచ్ లు పెద్దరామ కోటయ్య, ఒట్టే రామిరెడ్డి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీర్ల సుబ్బారావు మరియు మాజీ ఎంపిటిసి, భీమవరపు శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, వాలంటరీ గ్రామ ప్రజలు సీరియల్ నాయకుడు వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపుతున్న రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని కేబి రోడ్డు పక్కన సుభాని నగర్ వద్ద ఏర్పాటు చేసిన లిజగనన్న ఉచిత భోజన క్యాంటీన్‌లి పేదల కడుపు నింపుతోంది. చిలకలూరిపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వివిధ పనులపై పట్టణానికి వచ్చిన వారితోపాటు పట్టణానికి చెందిన పలువురు అన్నార్తులు ఉచిత భోజన క్యాంటీన్ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు. శనివారం (3వ రోజు) ఇన్ ఇన్వందలాదిమంది క్యాంటీన్లో భోజనం చేసి మల్లెల రాజేష్ నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక యువత ఈ క్యాంటీన్ లో సేవలు అందిస్తున్నారు.

# బాధితకుటుంబాలకు భరోసానిచ్చిన రాజేష్‌నాయుడు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

మీకు నేను అండగా ఉంటా... అధైర్యపడకండి.. అని బాధిత కుటుంబాలలో వెలుగులు నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు. హామీ ఇవ్వడమే కాదు.. ఇచ్చిన హామీ నిలబెట్టుకుటుంటూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు... వివరాలలోకి వెళితే... చిలకలూరిపేట మండలంలోని మద్దినగర్ 6వ లైనుకు చెందిన షేక్ మస్తాన్‌వలి(37) జనవరి 1వ తేదీ రాత్రి గుండెపోటుతో చనిపోయారు. ఉండటానికి సొంత ఇల్లు కూడా లేదు. మస్తాన్‌వలి భార్య నాజియా, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు అనాధలుగా మిగిలారు. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబం వారిది. దీనికితోడు అప్పుల బాధ వారిని మరింత కుంగదీసింది. ఏమిచేయాలో దిక్కు తోచని పరిస్థితి. ఈ విషయాన్ని మద్దినగర్ పెద్దలు ఉమర్ వలి, ఆర్కే బాజీలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. బాధిత కుటుంబం సమస్య విని గుండె తరుక్కుపోయిన మల్లెల రాజేష్‌నాయుడు క్షణం ఆలోచించకుండా ఆ కుటుంబానికి అండగా ఉంటానని అభయమిచ్చారు. శనివారం



మద్దినగర్‌లోని మస్తాన్‌వలి నివాసగృహం వద్దకు వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణ సాయంగా నగదు అందజేశారు. ముగ్గురు పిల్లలను బాగా చదివించాలని.. వారి చదువులకు అయ్యే ఖర్చులు తానే భరిస్తానని తెలియజేసి.. వారి పాలిట దేవుడిలా నిలిచారు. నేటి వర్తమాన రాజకీయాలలో ఎంతోమంది నాయకులు హామీలు.. ఇస్తుంటారు.. మాటలు ఇస్తుంటారు.. కానీ వాటిని నెరవేర్చడంలో మాత్రం కొంతమంది అంతగా ఆసక్తి చూపరు.. కానీ మల్లెల రాజేష్ నాయుడు వ్యవహారశైలి అందుకు భిన్నం. మాట ఇవ్వడమే కాదు.. ఇచ్చిన క్షణం నుంచే నెరవేర్చాలన్న సంకల్పంతోనే ఆయన ముందుకు సాగుతుంటారు. మద్దినగర్‌లో మస్తాన్‌వలి కుటుంబానికి సాయం చేసిన రాజేష్‌నాయుడుకి స్థానిక పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు గుత్తా వేములయ్య, మునిసిపల్ కౌన్సిలర్‌లు జమీలా, మీరాబి, జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్‌వలి, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి, మద్దినగర్ యువత గౌస్, నాగూర్, ఇక్బాల్, రమీజ్,మోదిన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మెకు మార్కెట్ ముఠావర్కర్ల యూనియన్ సంఘీభావం



మాచర్ల, మేజర్‌న్యూస్

రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు మాచర్ల పట్టణంలో ఎంసిపిఐ,సిటియు రాష్ట్ర నాయకులు పోలేపల్లి అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు శనివారం పట్నంలోని ఏఐటియుసి అనుబంధ సంఘమైన శ్రీలక్ష్మీ చెన్నకేశవ కూరగాయల మార్కెట్ హమాలి ముఠా వర్కర్స్ యూనియన్ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మిద్దె పోగు బాబురావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా కార్మికుల కష్టాలు తీర్చలేక పోతున్నాయని ఎన్నికలకు ముందు ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి గెలిచిన అనంతరం వాటిని తుంగలో తొక్కి కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన కోరికలను చర్చల ద్వారా వెంటనే పరిష్కరించాలని బాబురావు ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్ ముఠా యూనియన్ నాయకుడు పగడాల బ్రహ్మయ్య మాట్లాడుతూ మార్కెట్లో ప్రతిరోజు వచ్చే కూరగాయల వ్యర్థాలను మున్సిపల్ కార్మికులు వారి విధులలో భాగంగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం తీసుకెళ్తుండడంతో మార్కెట్ పరిసరాలు శుభ్రంగా ఉంటున్నాయని అన్నారు. మున్సిపల్ కార్మికులు కష్టపడి పనిచేస్తున్నందునే పట్టణంలోని పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. కనుక ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏసుబోయిన శివ, చిన్ని వీరనారాయణ, రామిశెట్టి భాస్కర్, గుద్దే వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ బాషా, ఏసుబాబు,వీర లింగయ్య,రాజేంద్ర నాయక్,కొమ్ము మోషే,పసుపులేటి కోటేశ్వరరావు, మాచర్ల కన్నయ్య, నాగరాజు, జానమ్మ, లక్ష్మయ్య, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి

పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్

పిడుగురాళ్ల పట్టణంలోని చీతిరాల వీధి సచివాలయం పరిధిలో లబ్ధిదారులకి పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి వాలంటీర్స్ వచ్చి పింఛన్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డి కావాలా.. లేక జన్మభూమి కమిటీలతో దోచుకునే చంద్రబాబు కావాలా అంటూ అవ్వ ,తాతలను ఆలోచించుకోమని, వచ్చే ఎన్నికలలో మీరే నిర్ణయించాలని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పెన్షన్ దారులకు పిలుపునిచ్చారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ఏటా పింఛన్ సొమ్మును ప్రభుత్వం పెంచుతూ వచ్చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలలో కూడా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. చీతిరాల వీధి సచివాలయ ఆవరణలో రూ. 3వేలు పింఛను మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శనివారం పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్



కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర రావు, వైసీపీ మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మూడేళ్ల వెంకటేశ్వర రెడ్డి, వైసీపీ నాయకుడు అల్లు పిచ్చిరెడ్డి , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వైకాపా అరాచక పాలనను తరిమికొట్టడానికే.. రా కదలి రా: మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

రాష్ట్రాన్ని జగన్ నుండి విముక్తం చేసి, వైకాపా అరాచక పాలనను తరిమికొట్టడమే తెలుగుదేశం పార్టీ రా కదలి రా..! కార్యక్రమం ముఖ్యోద్దేశం అని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. అన్నారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రాన్ని అన్నివిధాలు భ్రష్టుపట్టించిన సైకోను సాగనంపితేనే ఈ రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిరంకుశ, అవినీతి, రాక్షస ఏలుబడిని తుదముట్టించడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు ప్రత్తిపాటి. . ప్రజల్ని బటన్ నొక్కుతున్నామన్న భ్రమల్లో ఉంచి లక్షల కోట్లు దోచుకున్న జగన్‌కు పాలకుడిగా కొనసాగే అర్హతే లేదన్నారు. మొత్తం 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కాజేస్తున్నారు, అందులో విశాఖపట్నంలోనే 40వేల ఎకరాల వరకు ఉన్నాయన్నారు . ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్ర చందనం రూపంలో జగన్ రెడ్డి కుటుంబం 3.5 లక్షల కోట్లు కొల్లగొట్టిందన్నారు. ఇంత దారుణమైన దోపిడీని రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ చూడలేదన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు అన్న తేడా లేకుండా కనిపించిన భూమినల్లా వైకాపా నేతలు కబ్జా చేస్తున్నారని, దారి తప్పిన ఈ పరిస్థితుల్ని చక్కదిద్దాలంటే తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చడంతో పాటు అన్నివర్గాల సంక్షేమానికి



తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతోనే న్యాయం జరుగుతుందన్నారు. కానీ అది సాధ్యం కావాలంటే మళ్లీ అధికారంలోకి రావాలని అడ్డదారులు తొక్కుతున్న జగన్ ముఠాను అందరు కలసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఆయన అన్నారు. వైకాపా పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై వారిలో చైతన్యం కల్పించేందుకు తెదేపా జయహో బీసీ కార్యక్రమంతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. బీసీలకు రాజ్యాధికారాన్ని ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అని.. వైకాపా పాలనలో దాదాపు 52.5 శాతం ఉన్న బీసీలు, మైనార్టీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వంలో పేదలు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి వచ్చిందని.. బీసీలకు ఏం చేశారని వైకాపా నేతలు బీసీ సాధికార యాత్ర చేపడతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి మాత్రమే బాగుపడ్డారని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థలను నిర్వీర్యం చేశారని.. సర్పంచులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించి స్వాహా చేసిన ఘనుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. కీలకమైన పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని ప్రత్తిపాటి వెల్లడించారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి నాయకులున్నారు.

## నేడు ముదిరాజ్ కళ్యాణ మండప శంకుస్థాపన కార్యక్రమం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:
మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్ ఆర్టీసీ డిపో ఎదురుగా గొర్రెల మండి వద్ద ముదిరాజ్‌ల కళ్యాణ మండపంను నిర్మించేందుకు నేడు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్లు కొర్నె నారాయణ ముదిరాజ్, ఎలుగు మద్దిలేటి స్వామి ముదిరాజ్, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ మాచర్ల చిన ఏసోబు, 24వ వార్డు కౌన్సిలర్ తాళ్ళ గోవర్ధిని ముదిరాజ్ హాజరవుతారని మాచర్ల ముదిరాజ్ మహాసభ ఆహ్వాన కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముదిరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొనాలని కోరారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు



మాచర్ల, మేజర్‌న్యూస్
మాచర్ల పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ క్రీడా ప్రాంగణం నందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ ముచ్చటైన ముగ్గులు మన హైందవ సంస్కృతికి ప్రతీక అని, ఆడపడుచులు వేకువ జామునే లేచి ఇల్లు అలికి ముగ్గులు వేయడం మన సాంప్రదాయం అని,సంక్రాంతికి ప్రత్యేకించి ముగ్గులను పండుగగా భావిస్తారని అన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు స్కూల్ ఇన్చార్జి గౌరీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలపై బైండోవర్ కేసులు

మాచర్ల, మేజర్‌న్యూస్:
వెల్దుర్తి మండలం మరసపెంటకు చెందిన 19 మంది టీడీపీ నేతలపై బైండోవర్ కేసులు నమోదయ్యాయి. శనివారం వీరిని మండల కేంద్రమైన వెల్దుర్తిలోని మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వద్ద హాజరుపరిచారు. వీరిలో టీడీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మూఢావత్ వజ్రం నాయక్‌తో పాటు మరో 18 మంది టీడీపీ నేతలు ఉన్నారు.



# రాజకీయ శిఖరాగ్రానికి చేరిన తెలుగువాడు పి.వి

### సమైక్యవాది బహుముఖ ప్రజ్ఞాశాలి నరసింహారావు: రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు

### పదవులకు వన్నెతెచ్చిన పీవీ నరసింహారావు: పూర్వసభాపతి కోన రఘుపతి







సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్:
బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సమైక్యవాదిగా, సమాజంతో కలిసి ఎదిగి రాజకీయ శిఖరాగ్రానికి చేరిన పీవీ నరసింహారావు ఆదర్శనీయు డని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు కొనియాడారు. శనివారం రైల్వే స్టేషన్ మార్గంలో బ్రాహ్మణ సమాఖ్య ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు విగ్రహా విష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పూర్వ సభాపతి, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఉన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పీవీ నరసింహారావుతో నాకు ప్రత్యక్ష అనుభవం ఉందని వివరించారు. తెలుగు వాడు కావడం మన గర్వకారణం అని అన్నారు. పూర్వ సభాపతి కోన రఘుపతి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా అనేక బాధ్యతలను నిర్వహించిన పీవీ నరసింహారావు తెలుగుజాతికే వన్నెతెచ్చాడని వివరించారు. ముందుగా స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహావిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో వావిలాల గోపాల కృష్ణయ్య మనవడు మన్నవ సోడేకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, బ్రాహ్మణ సమాఖ్య నాయకులు ప్రముఖ వైద్యులు డా. శ్రీధర్, పట్టణానికి చెందిన పలువురు నాయకులు, తదితరులున్నారు.

# మాట నిల్పుకున్న రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:
మాట ఇవ్వడమే కాదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకవడం అంటే మాటలు కాదు. కానీ చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమనేది పెద్ద విషయమేమీ కాదని నిరూపించారు. చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు. సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిననాటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పలు సమస్యలను రాజేష్‌నాయుడు వద్ద ప్రస్తావివస్తున్నారు. వెంటనే ఆయా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి రాజేష్‌నాయుడు తీసుకువెళ్లడంతోపాటు సత్వరమే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే సుభానినగర్ ఖబరస్థాన్‌కు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. మసీదుకు, ఖబరస్థాన్‌కు వెళ్లేందుకు కూడా అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. ఖబరస్థాన్‌కు కనీసం జనాజా కూడా తీసుకెళ్లడం ఎంతో ప్రయాసతో కూడుకుంటోంది. ఈ నేపథ్యంలో సున్ని జమాయత్ కమిటీ గౌరవ అధ్యక్షులు, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దరియావలి, మసీదు కమిటీ సభ్యులు శుక్రవారం ఉదయం సమస్యను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన రాజేష్‌నాయుడు వెంటనే మునిసిపల్ అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన రహదారి కాల్వల నిర్మాణం చేపట్టాలని సూచించారు. సాయంత్రానికే అధికారులు ర.6.5లక్షల గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో ఖబరస్థాన్‌కు ఇరువైపులా కాల్వలు, పక్కా రోడ్డు నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేశారు. మాట ఇచ్చి వెంటనే నెరవేర్చిన రాజేష్‌నాయుడుగారికి సున్ని జమాయత్ కమిటీ గౌరవ అధ్యక్షులు, మైనార్టీకార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమంలో మునిసిపల్ డీఈ తోట వెంకటరమణ, ఏఈ జ్యోతి, కౌన్సిలర్‌లు యూసుఫ్ అలి, ములకలూరి బాజిమున్నిసా,నాగుల్‌మీరా, కరిముల్లా, మీరాబి, బేరింగ్ మౌలాలి, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్‌రావు, మసీదు కమిటీ అధ్యక్షులు జహీరుద్దీన్, సెక్రటరీలు బాజాని, సైదా, వైస్ ప్రెసిడెంట్ బాజాని, ట్రెజరర్ బాజిబాబా, సభ్యులు కరిముల్లా, షుకూర్‌సా, ఎస్.ఎం.ఎస్ సుభాని, ములకలూరి బాజివలి, డీలర్ సుభాని, తూబాటి సుభానిమేస్త్రి, జాకీర్‌వలి, నాగూర్, సయ్యద్ ఖాదర్‌బాబా, ఆర్టీసీ కరిముల్లా, ఎల్.ఎం.డి కరిముల్లా, బాషా మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సురక్షిత నీటి ప్లాంటును ప్రారంభించిన రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్
పట్టణంలోని 38వ వార్డు పోలిరెడ్డిపాలెంలో అసిస్ట్, డీఎస్వీ సంస్థల ఆధ్వర్యంలో 1000 లీటర్‌ల కెపాసిటీ గల ఉచిత సురక్షిత నీటి ప్లాంటును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ చిలకలూరిపేట, పరిసర ప్రాంతాలను కాకుండా పలు జిల్లాల్లో అసిస్ట సంస్థ మంచినీటి కొరతను తీరుస్తుందని వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అసిస్ట అసోసియేటెడ్ డైరెక్టర్ కృష్ణ హరీష్, మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, ఎడ్లపాడు జడ్పిటిసి ముక్తా వాసు మైనార్టీసెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, కో ఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్‌రావు, వార్డ్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి యాదాల సుజాత, కుప్పాల శంకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ బాలకోటి నాయక్, అంజిబాబు నాయక్, మిరియాల సురేష్, జిలాని, అసిస్ట ప్రతినిధి మూర్తి, డిప్యూటీ డైరెక్టర్ రవి బాబు, డేవిడ్, పోలిరెడ్డిపలెం ప్రజానీకం పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల కాగడాల ర్యాలీ



దాచేపల్లి మేజర్‌న్యూస్: దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ప్రతిరోజు వినూత్న రీతిలో నిరసన తెలియజేస్తున్నారు. మా డిమాండ్లు పరిష్కరించాలని కష్టపడుతున్న మాపై రాష్ట్ర ప్రభుత్వం కనికరించి మా డిమాండ్లు పరిష్కరించాలని స్థానిక లైబ్రరీ సెంటర్ నుంచి ఆర్ అండ్ బి బంగ్లా వరకు కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని మా డిమాండ్లు పరిష్కరించి నా కుటుంబాలను రోడ్డును పడ కుండా ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ ర్యాలీలో నగర పంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు.

# జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ జట్టు ఎంపిక

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టు ఎంపిక జరిగింది. పిడుగు రాళ్ల పట్టణంలోని స్కాలర్స్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో శనివారం జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమాన్ని స్కాలర్స్ కాలేజీ ప్రిన్సిపల్ ఆవుల జనార్ధన్ రుబెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడల్లో రాణించాలని అభినందించారు. అనంతరం నిర్వహించిన సెలక్షన్స్‌లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను పల్నాడు జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ కి ఎంపిక చేశారు. స్కాలర్స్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు షేక్ నజీర్, ఏం.చందు, కోసూరు మండలానికి చెందిన పి ఖలీల్, కే . శ్యామ్ జే.హేమ చంద్ర, పి.జహీర్ ఖాన్,గుండ్లపల్లి హైస్కూల్ విద్యార్థులు





షేక్ సమీర్ వలి, షేక్ బాబర్ వలి ,ముజాహిద్, బి.నిఖిల్, కే.సాగర్, సిహెచ్.భర్గవ్, సిహెచ్. సాయిలు చరణ్ లను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా కు ఎంపికైన జట్టు ఈ నెల ఒం గోలు లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు అన్నారు. జిల్లా జట్టు ఎంపిక ను పల్నాడు జిల్లా టెన్నిస్ బా ల్స్ క్రికెట్ సెక్రటరీ సెక్రటరీ కోటేశ్వర రావు అధ్వర్యంలో జరిగాయి. జిల్లా జట్టు కు ఎంపికైన క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యయులు ఏమ్. వెంకట్రావు ఏమ్. సంతోష్ చంటి , క్రీడాకారులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు



రెంటచింతల, మేజర్‌న్యూస్

సమాజంలోని అవసరార్థులకు చేసే దానధర్మాలు పుణ్యప్రదం అని అంతోని విజయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వాసిమల్ల ఆనందకుమార్ అన్నారు. శనివారం స్థానిక రైలు పేటలో నిర్వహించిన మర్రి రత్నమ్మ తొలి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ,అన్నదానం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నేటి యుగంలో పుణ్యం పొందే మార్గాలలో దానధర్మాలు ఒకటని పెద్దలు తెలిపారన్నారు. సమాజ సేవలో భాగంగా చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి సమాజ హిత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ధర్మ మార్గంలో పయనిస్తూ దానం చేయడం ద్వారా పుణ్యం కలుగుతుందని,పుణ్యం కోసం దానం చేస్తే అది స్వార్థం అవుతుందని,నిస్వార్థంగా దానం చేయడమే ఉత్తమ లక్షణం అన్నారు. యువత దాన గుణాన్ని అలవర్చుకొని తోటి వారి అవసరాన్ని గుర్తించి ఆదుకునేందుకు దానధర్మాలు చేసి త్యాగనిరతి చాటుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ మర్రి అనిల్ కుమార్, అంతోని కనికరం, తులసి,వరలక్ష్మి, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## దేవరాజు(బాబు)కు నివాళి అర్పించిన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని 17వ వార్డు వెంగళరెడ్డి నగర్‌కు చెందిన పంజాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగి దేవరాజు(బాబు) ఆదరణ కూడిక శుక్రవారం ఆయన స్వగృహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వకర్త మల్లెల రాజేష్‌నాయుడు పాల్గొని దేవరాజు చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పుల్లగూర అనూరాధ–భరత్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మైనార్టీసెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి, వార్డు వైఎస్సార్‌సీపీ ప్రెసిడెంట్ పొనుగుబాటి మోషే, కొమ్మతోటి శ్రీను, మాదాసు రవీంద్ర, వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, దేవరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందుల వలన వ్యక్తి మృతి



నరసరావుపేట, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో శనివారం స్థానిక చిన్నపిల్లల ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు ఇస్త్రీ బండిని నడుపుకుంటున్న మద్దాలి శేషగిరిరావు (45) వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల వలన స్థానిక చిన్న పిల్లల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన పురుగుల మందు సేవించి ఆత్మహత్యక చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో కనీస అవసరాలు తీర్చుకోలేక ఆత్మాభిమానాన్ని చంపుకొని యాచక వృత్తికి పాల్పడలేక ఆత్మహత్య చేసుకున్నారని తెలిసింది. సంఘటన గురించి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని చదలవాడ వాపోయారు.ప్రభుత్వ అసమర్థత వల్ల జరిగిన ఈ ఆత్మహత్యను ప్రభుత్వ తప్పిదంగా భావించి కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లించాలని బాబు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మక్కెన ఆంజనేయులు,కాకుమాను వెంకట్రావు,శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## హస్తకళల ప్రదర్శన-శిక్షణ కార్యక్రమం




విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

మాచర్ల మండలం కొత్తూరు గ్రామంలో విజయవాడ కు చెందిన హస్త కళా సేవా కేంద్రం,కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శనివారం హస్తకళల ప్రదర్శన– శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హస్తకళాకారులకు హస్తకళల తయారీపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ అచ్చిరెడ్డి మాట్లాడుతూ హస్తకళలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. కొత్తూరు లో హస్తకళ పరిశ్రమ అభివృద్ధి చెందడం గర్వనీయం అన్నారు.సీనియర్ జర్నలిస్ట్,రచయిత పున్నా కృష్ణ మూర్తి మాట్లాడుతూ నేటి యువత హస్తకళలపై అవగాహన పెంచుకోవాలన్నారు.కొత్తూరు లో చేనేత పరిశ్రమ తో పాటు హస్తకళల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందడం గర్వించదగ్గ విషయం అన్నారు. హస్తకళాకారుల అభివృద్ధికి ఇటువంటి అవగాహన సదస్సులు దోహద పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హస్తకళ సేవా కేంద్ర సంచాలకులు మొమిన్ షరీఫ్,కే. సత్యనారాయణ,హస్త కళా కారులు రామారావు, నాసరయ్య, రమేష్, కృష్ణజ, ఏలే వెంకటేశ్వర్లు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్

మండలం లోని మేళ్ళవాగు గ్రామం నందు వైయస్సార్ రైతు భరోసా కేంద్రం మరియు వైయస్సార్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భవనాలను ప్రారంభించిన శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు, నూతనంగా వచ్చిన పెన్షన్ దారులకు 3 వేల రూపాయల వైయస్సార్ పెన్షన్ కానుక ను అందించారు. అనంతరం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జగనన్న ప్రభుత్వం ద్వారా పూర్తి ఉచితంగా వచ్చిన ట్యాబ్ లను విద్యార్థులకు పంపిణీ చేసిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు . వారితో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ముప్వ శేషు రెడ్డికి నివాళులర్పించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్

మండలంలోని మానుకొండవారి పాలెం గ్రామములో తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్వ శేషు రెడ్డి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హెరామనికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## అంగన్వాడి వర్కర్లపై యస్మాప్రయోగం దుర్మార్గమైన చర్య



దాచేపల్లి, మేజర్‌న్యూస్

అంగన్వాడి వర్కర్లపై ఎస్మా ప్రయోగం దుర్మార్గమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు జీవో నెంబర్ 2 లు రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కార్మిక విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడి వర్కర్లపై జగన్ ప్రభుత్వం శనివారం జీవో నెంబర్ రెండును తీసుకొచ్చి ఎస్మాపరోగించడానికి ప్రయోగం చేయనుంది దీన్ని తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంది ఖండిస్తుంది ఇటువంటి దుర్మార్గమైన చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవటం హేయమైన చర్యని ఇటువంటి జీవోలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం కార్మికుల వైపు పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అంగన్వాడీ కార్యకర్తలు వారి సమస్యల పట్ల వారు డిమాండ్లను శాంతియుత పద్ధతిలో చేస్తూ ఉంటే ఎస్మా ప్రయోగం అనే జీవోను తీసుకురాటం మంచి పద్ధతి కాదని వారు పేర్కొన్నారు వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం నిలబడుతుందని గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీ కార్మిక విభాగం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ గౌస్ తెలిపారు.

## ఎస్మా జీవో కాపీలను దగ్ధం చేసిన అంగన్వాడీలు

పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్



అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పిలుపులో భాగంగా 26వ రోజు పట్టణంలో బంగ్లా సెంటర్ నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం సిడిపిఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అంగన్వా డీలపై ఎస్మా ప్రయోగిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ రెండు ను రద్దు చేయాలని జీవో కాపీలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష,కార్యదర్శిలు షేక్ హాజర, శాంతామణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై అస్మాస్ చట్టం ప్రయోగిస్తూ జీవో నెంబర్ రెండు విడుదల చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారత, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల పట్ల సానుకూల వైఖరి అని,రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం అంటే మేకతోలు కప్పుకున్న పులిలాంటిదేనని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని,ఇలాంటి జీవోలు ఎన్ని విడుదల చేసినా మేము బెదరమని ప్రభుత్వాన్ని హెచ్చరించి,జీవో కాపీ లను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు,అంగన్వాడి కార్యకర్తలు కవిత, బుజ్జి,సుజాత,శివరంజని,పద్మ ,జయశ్రీ,పీర్మాబీ,ఆశ పాల్గొన్నారు.

## పుష్పఅలంకరణ వేడుకల్లో ప్రత్తిపాటి



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్

పట్టణంలోని, ఎన్టీఆర్ నగర్ (52 ఏకరాలు) నందు టిడిపి నాయకులు ఇట్టే శివ నాగేశ్వరరావు కుమార్తె పుష్పాలంకరణ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుపాల్గొని పాపను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా, రాష్ట్ర బీసీ నాయకులు తుపాకుల అప్పారావు, మాలంపాటి రమణ పలువురు టిడిపి నాయకులువున్నారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**

1. ఇజ్రాయిల్ హమాస్ కాల్పుల విరమణ పై ఐక్య రాజ్య సమితి భద్రతా మండలిలో అమెరికా తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది

2. డిసెంబర్ 8న ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి 12 దేశాలు అనుకూలంగా మద్దతు తెలిపాయి

3. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రత మండలి లో అమెరికా రాయబారిగా రాబర్ట్ వుడ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీసరైనవి

**2. చత్తీస్గఢ్ నూతన ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్సాయ్ ఎంపిక కావడంజరిగింది. అయితే ఈరాష్ట్రంలో ఆది వాసులు జనాభా మొత్తం ఎంత శాతం కలరు?**

1. 32% 2. 23% 3. 16% 4. 28%

**3. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**

1. భారతదేశానికి చెందిన రాధానాథ్ సిగ్దర్ అనే గణిత పరిశోధకుడు 1853లో ఎవరెస్టు శిఖరం ఎత్తును కనుగొన్నారు.

2. భారత్లో హిమాలయ శ్రేణులు 2,450 KM మేరకు విస్తరించి ఉన్నాయి.

3. గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడులో, విస్తరించిన పశ్చిమ కనుములను యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా 2013లో గుర్తించడం జరిగింది

4. పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళ నాడు వరకు తూర్పు కనుమలు విస్తరించి ఉన్నాయి

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. 4 మాత్రమే

**4. 2022 నాటికి దక్షిణాసియాలో ఎన్నికోట్లమంది పోష కాహార లోపంతో బాధపడుతున్నారని ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ FAO తన నివేదికలో పేర్కొంది?**

1. 4.5 కోట్లు 2. 2.5 కోట్లు
3. 5.5 కోట్లు 4. 5.2 కోట్లు

**5. ఆడుదాం ఆంధ్ర ప్రత్యేక కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొత్తం ఎన్నికోట్లు కేటా యించడం జరిగింది?**

1. 114.50 కోట్లు 2.114.25 కోట్లు
3. 114. 45 కోట్లు 4. 114.65 కోట్లు

**6. ప్రపంచవ్యాప్తంగా గుండెకు సంబంధించిన వ్యాధు లతో సంభవించే మరణాలలో 1990 సంవత్సరం నాటికి 1.24 కోట్లు ఉండగా 2022 సంవత్సరం నాటికి ఎన్ని కోట్లకు చేరింది?**

1. 1.78 కోట్లు 2. 1.98 కోట్లు
3. 2.24 కోట్లు 4. 2.78 కోట్లు

**7. కృత్రిమ మేధపై అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సును ఇటీవల ఎక్కడ నిర్వహించారు?**

1. న్యూఢిల్లీ- డిసెంబర్ 12
2. ముంబై- డిసెంబర్14
3. బెంగళూరు- డిసెంబర్ 16
4. హైదరాబాద్- డిసెంబర్18

**8. అక్రమ వలసదారులకు సంబంధించినటువంటి సమాచార సేకరణలో భాగంగా ఎంతమందికి భారత్ పౌరసత్వాన్ని ఇచ్చినట్లుగా కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వివరించడం జరిగింది?**

1. 17,861 2. 16,781 3. 18,671 4. 19,761

**9. YSR సుజలధార ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏ తేదీన ప్రారంభించారు?**

1. డిసెంబర్12 2023 2. డిసెంబర్14 2023
3. డిసెంబర్13 2023 4. డిసెంబర్15 2023

**10. 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధిరేటును ADB ఎంత శాతంగా అంచనా వేయడం జరిగింది?**

1. 7.6% 2. 6.7% 3. 6.3% 4. 6.9%

**11. క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**

1. జాతీయ ఇందనపొదుపు దినోత్సవాన్ని డిసెంబర్ 15 నిర్వహిస్తారు

2. దేశీయంగా సౌర మరియు పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 2030 కల్లా 550 గిగా వాట్లకు పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

3. దేశీయంగా నాలుగో వంతు వాయు కాలుష్యానికి రవాణా రంగం కారణం

4. ఇంధన వనరుల వినియోగంలో భారత్ మూడవ స్థానంలో కలదు

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. 4 మాత్రమే

**12. అధునాతన యుద్ధ విమాన తయారీలో భాగంగాF-X యుద్ధ విమానాలను ఏ దేశాలు సంయుక్తంగా అభివృద్ధి చేయనున్నాయి?**

1. ఇటలీ, జర్మనీ, బ్రిటన్ 2. జపాన్, ఇటలీ, బ్రిటన్
3. బ్రిటన్, జపాన్, చైనా 4. జపాన్, బ్రిటన్, అమెరికా

**13. ఈ క్రింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**

1. డీ కోడింగ్ ద లీడర్ అనే పుస్తకాన్ని హైదరాబాద్ లో డిసెంబర్ 16 న ఆవిష్కరించడం జరిగింది




## ప్రపంచంలో అతిపెద్ద నౌక పేరు ఏమిటి?

2. పెద్ది రాజారావు ఈ పుస్తకాన్ని రచించారు

3. ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

4. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిత్వం ఆలోచన విధానాన్ని పరిచయం చేసే ప్రయత్నంలో భాగంగా ఈ పుస్తకాన్ని రచించారు

1. 1,2,3 సరైనవి 2. 2,3,4 సరైనవి
3. 1,3,4 మాత్రమే 4. 1,2,4 మాత్రమే

**14. సింధు నాగరికత కాలంలో గుజరాత్ లోని కచ్‌లో ఉల్కాపాతం సంభవించిందని దానివల్ల రేగిన దుమ్ము ధూళి నాగరికత క్రమంగా అంతరించి పోవడానికి దారి తీసి ఉండవచ్చని ఇటీవల ఏ విశ్వవిద్యాలయా నికి చెందినభూగర్భ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు?**

1. కేరళ 2. గుజరాత్ 3. ఢిల్లీ 4. పంజాబ్

**15. భారతీయులు కనిపెట్టిన మొట్టమొదటి బిలం?**

1. లూనా 2. జిన్ 3. ఉల్కా 4. మార్

**16. మోదీ నవ సూత్రాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికానిది?**

1. నీటిపొదుపు- సంరక్షణ
2. శారీరక దృఢత్వం కలిగి ఉండడం
3. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం
4. సహజ వ్యవసాయ పద్ధతులు- చిరుధాన్యాల ఆవశ్యకత

**17. NSDP నివేదికకు సంబంధించి సరైన జతను గుర్తించండి?**

1. సిక్కిం తలసరి ఆదాయం- 5,19,694
2. హర్యానా తలసరి ఆదాయం-2,89,685
3. కర్ణాటక తలసరి ఆదాయం- 3,01,673
4. ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం-2,19,517

**18. ప్రపంచంలో అతిపెద్ద విలాసవంతమైన నౌకను ఇటీవల చైనా ఆవిష్కరించడం జరిగింది మరి అయితే ఈ నౌకయొక్కపొడవుఎంత?**

1. 234 మీటర్లు 2. 237 మీటర్లు
3. 243 మీటర్లు 4. 247 మీటర్లు

**19. ఆంధ్రప్రదేశ్‌లో 2020-21 సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరం నాటికి ధాన్యం సేకరణ ఎంత శాతం తగ్గిందని కేంద్ర ఆహార ప్రజా పంపిణీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి ఇటీవల లోక్‌సభలో పేర్కొన్నారు?**

1. 51.30% 2. 51.36%
3. 36.50% 4. 36.51%

**20. కేంద్ర సాహితీ పురస్కారానికి ఎంపికైనటువంటి పతంజలి శాస్త్రి ఏ జిల్లాకు చెందినవారు?**

1. తూర్పుగోదావరి 2.ఏలూరు
3. గుంటూరు 4. పశ్చిమగోదావరి

**21. జాతీయ క్రీడా పురస్కారాలకు సంబంధించి ఈ క్రింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**

1. గణేష్ప్రభాకర్- ద్రోణచార్య అవార్డు
2. వినీత్కుమార్ శర్మ- ధ్యాన్చంద్జీవితకాల పురస్కారం
3. భాస్కరన్- ద్రోణచార్య అవార్డు
4. కవితసెల్వరాజ్- ధ్యాన్చంద్జీవితకాల పురస్కారం

**22. పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (PLFS) నివేదిక ప్రకారం ఏ ప్రాంతంలో పట్టభద్రుల నిరుద్యోగితా రేటు తక్కువగా కలదు?**

1. చండిగడ్ 2. రాజస్థాన్
3. అండమాన్,నికొబార్దీవులు 4. ఒడిశా

**23. టెలి కమ్యూనికేషన్స్ బిల్ -2023ను లోక్‌సభ ఏ తేదీన ఆమోదించడం జరిగింది?**

1. డిసెంబర్ 20 2. డిసెంబర్21
3. డిసెంబర్12 4. డిసెంబర్18

**24. ప్రపంచ జనాభాలో ఎంత శాతం తుఫానుల తీవ్రతకు గురవుతున్నారు?**

1. 6-12% 2. 12-16%
3. 6-14% 4. 4-12%

**25. UAE లో నిర్వహించినటువంటి ఆసియా యూత్ చెస్ ఛాంపియన్షిప్ లో స్వర్ణ పథకం గెలిచినవారు?**

1. కీయనాపరిహార్ 2. తేజస్విని
3. శర్వాణిక 4. అధ్యరంగనాథన్

**26. ఈ క్రింది వాటిలో సరికాని అంశాన్ని గుర్తించండి?**

1. CEC, EC బిల్లులకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది.రాజ్యసభడిసెంబర్12 నఆమోదంతెలిపింది

2. లోక్‌సభలో విపక్ష నేత లేనిపక్షంలో అతిపెద్ద ప్రతి పక్ష పార్టీ నేతను ఎంపిక కమిటీలకు తీసుకుంటారు

3. తొలుత కేంద్ర న్యాయశాఖ మంత్రి నేతృత్వంలో సెర్చ్ కమిటీ జాబితాను రూపొందిస్తుంది

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీసరైనవి

**27.** ప్రపంచంలో అతిపెద్ద నౌక ను చైనా ఆవిష్కరించడం జరిగింది ఈనౌక యొక్క పేరుఏమిటి?

1. మోబిలెగసి 2. మోబిలెహార్
3. గ్యాంగ్జొ. లెగసి 4. లెగసివార్

**28.** రాష్ట్రప్రభుత్వం. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ఇప్పటి వరకుఎన్నికోట్లు ఖర్చు చేయడం జరిగింది?

1. 1,309 కోట్లు 2. 1,305 కోట్లు
3. 1, 3,04 కోట్లు 4. 1, 306 కోట్లు

**29.** వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గాలి నాణ్యత సరిగ్గా లేకుంటే అక్కడ పనిచేసే వారి సృజనా త్మక సామర్థ్యం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఇటీవల ఏ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది?

1. సింగపూర్ 2. అమెరికా 3. ఇంగ్లాండ్ 4. చైనా

**30. "పోర్ట్నార్స్అఫ్ డెస్టిని"పుస్తకాన్ని రచించిన వారు?**

1.నరవణే 2.శరవనే 3. హరికిరణ్ 4.పెద్దిరామారావు

**31. చీఫ్ సెక్రటరీల మూడవ జాతీయ సదస్సును ఎక్కడ నిర్వహించనున్నారు?**

1. న్యూడిల్లి 2. బెంగళూరు
3. హైదరాబాద్ 4. విశాఖపట్నం

**32. లోక్‌సభలో టెలికాం బిల్లు -2023 ను ఏ తేదీన** ప్రవేశ పెట్టడం జరిగింది?

1. డిసెంబర్ 18 2. డిసెంబర్ 12
3. డిసెంబర్ 19 4. డిసెంబర్ 21

**33.** ప్రస్తుతం కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రిగా ఈ క్రింది వారిలో ఎవరు బాధ్యతలు నిర్వహిస్తున్నారు?

1. శ్యామలాదేవి 2. అన్నపూర్ణాదేవి
3. స్మృతి ఇరానీ 4. శైలజనాథ్

**34. 2017-18 లోGSTR-3B రిటర్ను దాఖలు చేసిన వారు ఎంత శాతం కలరు?**

1. 68% 2. 90% 3. 78% 4. 50%

**35.** సూరత్ విమానాశ్రయంలో గల కొత్త టర్మినల్ ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ తేదీన ప్రారంభించారు?

1. డిసెంబర్ 17 2. డిసెంబర్ 18
3. డిసెంబర్ 15 4. డిసెంబర్ 19

**36.బోధి గయాలోఅంతర్జాతీయ సంఘం ఫోరం 2023 ను ఏ తేదీన ప్రారంభించారు?**

1. డిసెంబర్ 20 2. డిసెంబర్ 21
3. డిసెంబర్ 22 4. డిసెంబర్ 24

**37. సింధు నాగరికత ప్రాంతానికి ఎన్ని కిలోమీటర్ల దూరంలో లూనాకలదు?**

1. 200 2. 300 3. 150 4. 175

**38.** విదేశీ పర్యటనల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొలిసారిగా ఈ క్రింది ఏ దేశాన్ని సందర్శించడం జరిగింది?

1. పూపువాన్యూగానియా 2. ఈజిప్ట్ 3. గ్రీస్ 4. చైనా

**39. కోవిడ్ 19 జేఎన్-1 ఉపరకం ఈ ఏడాది సెప్టెం బర్లో తొలిసారిగా ఏ దేశంలో వెలుగులోకి వచ్చింది?**

1. అమెరికా 2. చైనా 3. నేపాల్ 4. జర్మనీ

**40. ఇటీవల ఐరోపా ద్వీప దేశం మాల్టాకు చెందిన వాణిజ్యనౌక ఏ సముద్రంలో హైజాక్ గురైంది?**

1. పసిఫిక్ 2. ఎర్రసముద్రం
3. అరేబియాసముద్రం
4. హిందూమహాసముద్రం

**జవాబులు :**

1)3, 2)1, 3)4, 4)3, 5)2, 6)2, 7)1, 8)1, 9)2, 10)2, 11)4, 12)2, 13)3, 14)1, 15)1, 16)4, 17)3, 18)2, 19)2, 20)1, 21)3, 22)1, 23)1, 24)1, 25)1, 26)4, 27)1, 28)1, 29)1, 30)1 31)1, 32)1 33)2, 34)1, 35)1, 36)1, 37)1, 38)1, 39)1, 40)3



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

## వైఎస్ఆర్ పెన్షన్ కానుక



మాచవరం మేజర్ న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రోగ్రామ్ వైఎస్ఆర్ పెన్షన్కానుక అవ్వ&తాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 3000 వేలకు పెంచుకుంటూ పోతామని చెప్పిన మాట ప్రకారం నెరవేర్చటం జరిగింది. వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు అదేవిధంగా మన గురజాల శాసనసభ్యులు కాసు మహేష్రెడ్డి ఆదేశాలకు అను గుణంగా ఈరోజు వైఎస్ఆర్ పెన్షన్ కానుక అనే ప్రోగ్రాములు నిర్వహించారు. పల్నాడుజిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలం రేగులగడ్డ గ్రామంలో ఈరోజు వైయస్సార్ పెన్షన్ కానుక అనే ప్రోగ్రాంను నిర్వహించారు. ఈరోజు నుంచి పెన్షన్ 3000 ఇవ్వటం జరుగుతుంది. నాయకులు మాట్లాడుతూ చెప్పడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ కొండలు స్వామి మాజీ సర్పంచి నాగేశ్వ రావు గోవిందులు మాజీ ఎంపిటిసి ముక్కంటి సచివాలయం కన్వీనర్లు శీను సత్యానందం నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు బంగారు తల్లి కార్యక్రమం



కారంపూడి మేజర్న్యూస్

పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్ల పాఠశాల నందు . జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశాల మేరకు బంగారు తల్లి కార్యక్రమం తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు స్కూలు పిల్లలు రక్తహీనత కలిగి ఉండకూడదని. పౌష్టిక ఆహారం తీసుకొని హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచుకొని హెల్తీగా ఉండాలని. పిల్లల పట్ల తల్లిదండ్రులు. జాగ్రత్తలు వహించాలని. గర్భిణీ స్త్రీలను రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం అందించేలా అంగన్వాడి. కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కోటేశ్వరరావు ఒప్పిచర్ల గ్రామ సర్పంచ్ రమణ, చిన్నకొండలు. రెవెన్యూ సిబ్బంది. ఎమ్మె.హె.చ్పి. ఏ.ఎన్.ఎం. ఆశాలు కార్యకర్తలు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామోదయం కార్యక్రమం



కారంపూడి మేజర్న్యూస్

పల్నాడు జిల్లా ఒప్పిచర్ల గ్రామంలో గ్రామోదయం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండల తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్. ఒపిచర్ల గ్రామాన్ని తనిఖీ చేశారు. సిమెంటు రోడ్డులను. చెంచుకాలనీ వాసులను వారికున్న ఇబ్బందులను అడిగి తన పరిగణలోకి తీసుకున్నారు. అలాగే ప్రభుత్వం అందించే రేషన్ సక్రమంగా వస్తుందా లేదా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం. డంప్యార్డ్ దగ్గర పంచాయతీ కూలీలతో కలిసి కాఫీ తాగారు. క్యాటర్లో తాసిల్దారినైనప్పటికీ. పంచాయతీ కూలీల ప్రయాస వెనలేనిదని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో.కోటేశ్వరరావు. ఒప్పిచర్ల గ్రామసర్పంచ్ రమణ, చిన్న ఏడుకొండలు. వీ.ఆర్.ఏ.లు. వాలంటీర్లు. తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వివక్షత లేని పింఛన్

**సామాజిక పింఛన్తో వృద్ధుల జీవనానికి భరోసా – ప్రతినెల పట్టణంలో రూ.3.29కోట్ల పింఛన్ నగదు పంపిణీ**

**పట్టణ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబటి**





సత్తెనపల్లి రూరల్, మేజర్న్యూస్: ఏ పార్టీకి ఓటు వేసినా.. రాజకీయ వివక్షత లేకుండా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పింఛన్ మంజూరు చేస్తూ, ఇచ్చిన మాటను జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకున్నాడని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నూతన పింఛన్లు, పెంచిన మొత్తంతో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా 130 పింఛన్లు మంజూరయ్యాయని, కొత్తవి, పెంచిన పింఛన్ మొత్తంతో కలిపి 11,083 లబ్ధిదారులకు గాను ప్రతినెల రూ 3.29 కోట్ల పింఛన్ ల్లు పంపిణీ జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో అనేక అ క్రమాలు, చేసి ఆగడాలు సృష్టించారని ఆరోపించారు.

పింఛన్ల కోసం గంటలు రోజుల తరబడి ప్రభుత్వ కార్యాల యాల వద్ద వృద్ధుల, వికలాంగులు తీవ్ర వేదన అనుభవించాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రవేశపెట్టిన వాలంటీర్, సచివాల యాల వ్యవస్థలతో నేరుగా ఇంటివద్దకే, ఒకటో తేదీనే సూర్యోదయం కంటే ముందే పింఛన్ పంపిణీ జరుగుతోందన్నారు. వృద్ధులకు ఎలాంటి భారం కాకుండా అందుతున్న పింఛన్ వారి జీవనానికి భరోసా కల్పిస్తోందని వివరించారు. గత నాలుగున్నర ఏళ్లలో ఇంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు, సంస్కరణలతో కూడిన సుపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దించేందుకు కొంతమంది గుంపులుగా కలిసి వచ్చి కుయుక్తులు పన్నుతున్నారని మండిపడ్డారు. ఆ విషయం మీ అందరికీ తెలుసన్నారు.

మీ కుటుంబానికి మేలు జరిగితేనే జగన్మోహన్రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమములో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ నాగూ కోటేశ్వరరావు నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతితులు వైయస్సార్సీపి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

# కుటుంబానికి పెద్ద కొడుకులా సీఎం జగన్మోహన్రెడ్డి: ఎమ్మెల్యే




మాచర్లటౌన్, మేజర్న్యూస్:

రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకులా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పని చేస్తున్నారని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వై.యస్.అర్ పింఛన్ కానుక ద్వారా మాచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 6542మంది అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మలకు రూ.3000ల చొప్పున లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం మాచర్ల పట్టణంలోని వివిఎన్ గార్డెన్లో శనివారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అవ్వ తాతలకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.3000లు పెన్షన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో అందజేయడం జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ చైర్మన్ తురక కిషోర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన కార్యదర్శి బోయ రఘురామిరెడ్డి, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్, రెడ్డి, బూదల మరియమ్మ, కౌన్సిలర్లు మస్తాన్, గట్ల అరుణ కోటిరెడ్డి రామాంజి రెడ్డి, బాలస్వామి రెడ్డి, సంతోష్ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి అరాచక పాలనకు పరాకాష్ఠ

వినుకొండ మేజర్న్యూస్:

పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు విలేకరులతో మాట్లాడుతూ తక్షణమే జీవో 2 ఉపసంహరించు కోవాలని, అంగన్వాడీల కన్నీటిలో జగన్రెడ్డి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం అన్నారు. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్రెడ్డి నిరంకుశపాలనకు, పెత్తందారీ పోకడలకు నిదర్శనం. ఎస్మా ప్రయోగిస్తూ సమ్మె నిషేధించడానికి రాష్ట్రమేమైనా జగన్ రెడ్డి జాగీరా?అని ప్రశ్నించారు. ప్రజాస్వా మ్యంలో నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అంగన్వాడీలు సమ్మె చేస్తున్నదే జీతాల పెంపుపై అయినప్పుడు సమ్మె చేసిన కాలానికి వేతనాలు తగ్గించడమేంటి జగన్ రెడ్డీ? అన్నారు. ఉన్న వ్యవస్థ భరించలేనప్పుడు విప్లవం పుడుతుంది. రాష్ట్రంలో జరుగుతోన్నది అదే. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేరు. జీవోలతో అంగన్వాడీల న్యాయ పోరాటాన్ని అడ్డుకోలేరనీ, తక్షణమే జీవో నెంబర్ 2ను ఉపసంహరించుకోవా లన్నారు. అంగన్వాడీల పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతోంది. అంతిమ విజయం అంగన్వాడీలదే. ఒక్కో అంగన్వాడీ కార్యకర్త అపరకాళిగా మారి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూలదోయడం ఖాయం అన్నారు.

